## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:135 | బుధవారం డిసెంబర్ 10 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## నిబంధనలు ప్రజలను వేధించడానికి కాదు:

## ఇండిగో సంక్షోభంపై మోదీ



- ఇండిగో సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. వ్యవస్థలను మెరుగుపర్చేందుకే నిబంధనలని, ప్రజలను వేధించడానికి కాదని ఆయన స్పష్టం చేశారు.
- ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎన్డీయే పక్ష సమావేశంలో మోదీ మాట్లాడారని వెల్లడించారు.
- సామాన్య పౌరుల్ని ఇబ్బందిపెట్టే చట్టం, నిబంధన ఉండకూడదని, చట్టాలు ప్రజలపై భారంగా పరిణమించకూడదని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పారని కేంద్ర మంత్రి తెలిపారు.

2 లో

## ఎన్నికల సంస్కరణలపై మూడు ప్రశ్నలు సంధించిన రాహుల్‌గాంధీ



ఎన్నికల సంస్కరణల పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశంలోని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేందుకే భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను వాడుకుంటోందన్నారు. సీఈసీని కాపాడేందుకు ఏకంగా చట్టాలనే మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే తప్పు చేసినా శిక్ష అనుభవించకుండా తప్పించుకునే అవకాశాన్ని ఈసీ కి కల్పించారన్నారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద అనేక ఆధారాలు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి మూడు ప్రశ్నలు వేశారు.

పేజి 2లో

## ఫ్యూచర్ సిటీలో త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ: మంత్రి శ్రీధర్‌బాబు



## తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ వచ్చేసింది



2 లో

## ఫ్రీ హోల్డ్‌లోని 5,74,908 ఎకరాల

## అసైన్డ్ భూముల వివరాలు పునఃపరిశీలన: సీఎం చంద్రబాబు



- అసైన్డ్ భూముల పునఃపరిశీలన: గత ప్రభుత్వ హయాంలో ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన 5,74,908 ఎకరాల అసైన్డ్ భూముల వివరాలను పునఃపరిశీలించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.
- సీఎం సమీక్షా అంశాలు: ముఖ్యమంత్రి ఫ్రీ హోల్డ్‌లోని అసైన్డ్ భూములు, 22ఏ, రీ సర్వే, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు తదితర అంశాలపై రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.
- గ్రీవెన్సుల పరిష్కారం: గతేడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1 వరకు 5,28,217 గ్రీవెన్సులు రాగా, వాటిలో 4,55,189 పరిష్కరించబడ్డాయి. మరో 73 వేల వరకు పరిశీలనలో ఉన్నాయి.

అమరావతి: గత ప్రభుత్వ హయాంలో ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన 5,74,908 ఎకరాల అసైన్డ్ భూముల వివరాలను పునఃపరిశీలించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన అసైన్డ్ భూములు, 22ఏ, రీ సర్వే, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు తదితర అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

పేజి 2లో

## ఆసియాకు ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా తెలంగాణ



మిగతాది 2లో

- తెలంగాణ ఎకానమీ ప్రస్తుతం దాదాపు %వి%185 బిలియన్ల వరకు ఉంది.
- 3 ట్రిలియన్ డాలర్లు చేరుకోవడానికి 22 ఏళ్లలో 16 రెట్లు పెరగాల్సిన అవసరం ఉంది.
- ఇంతటి స్థాయిలో వృద్ధి చెందడం దేశ ఎకానమీ చరిత్రలో లేని లక్ష్యమని పేర్కొన్నారు.

## డిసెంబరు 9.. రాష్ట్ర ఏర్పాటుకు తొలి అడుగుపడిన రోజు: కేటీఆర్



హైదరాబాద్: తుది దశ తెలంగాణ ఉద్యమ ఫలితంగా రాష్ట్ర ఏర్పాటుకు తొలి అడుగుపడిన రోజు డిసెంబర్ 9 విజయ్ దివస్ అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. విజయ్ దివస్ సందర్భంగా ఆయన ఎక్స్‌లో.. కేసీఆర్ దీక్ష విరమించిన ఫోటోలు పంచుకున్నారు. సబ్బండ వర్గాల పోరాటం, అమరుల త్యాగం, కేసీఆర్ నిరవధిక నిరాహార దీక్షతో దిల్లీ పీఠం వణికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నేటికి 16 ఏళ్లు అని తెలిపారు. నవంబర్ 29న దీక్షా దివస్ లేకుంటే డిసెంబర్ 9 విజయ్ దివస్ లేదన్న ఆయన.. డిసెంబర్ 9 లేకుంటే జూన్ 2 లేదని అన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: అనిత



అమరావతి: అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హోంశాఖ మంత్రి అని అన్నారు. బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని విధాలా న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. సచివాలయంలో హోం మంత్రి అనితను అగ్రిగోల్డ్ బాధితులు కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరాశపడి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని సూచించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా న్యాయం చేస్తామన్నారు.

## అమెరికాలో కొనసాగుతున్న మంత్రి లోకేశ్ పర్యటన..

## ప్రముఖ కంపెనీల సీఈవోలతో భేటీ

- లోకేశ్ అమెరికా పర్యటన లక్ష్యం: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ అమెరికాలో వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహించారు.
- ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు: ఆయన ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు.



2 లో

## పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు: మంత్రి అనగాని



మిగతాది 2లో

## పరకామణి చోరీ కేసు.. హైకోర్టుకు సీఐడీ అదనపు నివేదిక



# జిల్లాన్యాయస్థానం నుండి ఢిల్లీ న్యాయస్థానం వరకు వినియోగదారులదే విజయం.

**జన సముద్రం న్యూస్ డిసెంబర్ 9 జిల్లా స్టాపర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన దివ్య క్షేత్రం భద్రాచలం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ లో అకౌంట్ నెంబర్ 62097 222 511 ఖాతా నుండి 20 19 లో ఖాతాదారునికి తెలియకుండా 1,10,000 ఒక లక్ష పదివేల రూపాయలు మాయం కావడం జరిగింది.అకౌంట్ అప్డేట్ చేసుకున్న సందర్భంగా ఈ విషయం తెలిసి సెప్టెంబర్2019 లో బ్యాంక్ వారికి, స్థానిక పోలీస్ వారికి నా అకౌంట్ నుండి మాకు తెలియకుండా సొమ్ములు మాయమైన విషయం కంప్లైంట్ ద్వారా తెలియజేయడం జరిగింది.

బ్యాంకు నుండి ఖాతాదారునికి న్యాయం జరగకపోవడంతో అకౌంట్ దారు ఆర్. లక్ష్మి ఖమ్మం జిల్లా వినియోగదారుల న్యాయస్థా నాన్ని ఆశ్రయించడం జరిగింది.జిల్లా న్యాయస్థానంలో సుమారు4 నాలుగు సంవత్సరాల సమయంలో అనేక వాయిదాలుజరిగిన పిమ్మట, అకౌంట్ దారునికి వడ్డీతో సహా ఖర్చుల తో కలిపి సొమ్ములు చెల్లించాల్సిందిగా జిల్లా న్యాయస్థానం బ్యాంకు వారిని ఆదేశించడం జరిగింది.అనంతరం బ్యాంకు వారు స్టేట్ ఫోరంను ఆశ్రయించారు. స్టేట్ ఫోరంలో సుమారు రెండేళ్లు వాయిదాలు జరిగి అక్కడ కూడా వినియోగదారునికి న్యాయం చేయమని కోరుతూ, జిల్లా ఫోరంలో సమస్యను పరిష్కరించమని స్టేట్ ఫోరం తెలియజేసింది. స్టేట్ ఫోరం ఇచ్చిన తీర్పు ప్రకారం జిల్లా ఫోరంలో అకౌంట్ దారునికి న్యాయం చేయాల్సిన బ్యాంకు వారు తమకు పైకోర్టుకు వెళ్లే సమయం లేకపోయినా సెంట్రల్ కంజ్యూమర్స్ ఫోరం (ఢిల్లీ) వారిని ఆశ్రయిస్తున్నట్లు జిల్లా ఫోరంకు తెలియజేసి ఢిల్లీ కోర్టుకు వెళ్లారు.

సెంట్రల్ కంజుమర్స్ ఫోరం ఢిల్లీ వారు డిసెంబర్ 9వ తేదీకి వాయిదా వేశారు. 9వ తేదీమంగళవారం సెంట్రల్ కన్స్యూమర్స్ న్యాయస్థానంలో స్టేట్ కన్స్యూమర్స్ ఫోరం ఇచ్చిన తీర్పుపై ( స్టే )ఇ0ట్రీమ్ ఆర్డర్ ఇవ్వమని బ్యాంకు వారు కోరగా30 రోజులలో మీరు దాఖలు చేయాల్సిన కేసును 45 రోజులకు ఆలస్యంగా వచ్చారని చెబుతూ న్యాయం అకౌంట్ దారుని పక్షాన ఉన్నందున ఢిల్లీ కంజుమర్స్ ఫోరం స్టే ఇవ్వడానికి నిరాకరించింది.

జిల్లా ఫోరం ఖమ్మం లో డిసెంబర్ 15వ తేదీన జరుగుతున్న వాయిదాలో అకౌంట్ దారునికి న్యాయం జరుగుతుందని హైకోర్టు న్యాయవాది ఆర్. వి. ఎన్. ఎస్ మూర్తి తెలిపారు.సుమారు 6 సంవత్సరాలకు పైగా నడుస్తున్న ఈ వ్యాజ్యంలో బ్యాంకు వారిపై కోర్టు ధిక్కరణ కేసు కూడా వేసే అవకాశం లేకపోలేదని అకౌంట్ దారులు తెలిపారు.

# పదవి కోసం కాదు, ప్రజల కోసం నూతన శకం ప్రారంభిస్తా

- **పాత విధానాల మధ్య ప్రజా పోరాటం చేస్తా**
- **పొనకల్ గ్రామ ప్రజల మనసు లోతుల్లో పాతుకుపోయిన దర్శనాల అనసూయ**

**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 09**

ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండల ప్రధాన మేజర్ గ్రామపంచాయతీ పోనకల్ పట్టణ కేంద్రంలో ఎన్నడూ లేని విధంగా స్థానిక సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నాయి ఈ ఎన్నికలలో ప్రధాన అభ్యర్థి అయిన దర్శనాల అనసూయ లి(కత్తెర)లిగుర్తు ఎన్నడు లేని విధంగా ప్రజల కొరకు ముందుండి ప్రజా సంక్షేమం కొరకే ఉన్నాను అంటూ ప్రజల్లో నుండి నన్ను ఎవ్వరు వేరు చేయలేరంటూ మంగళవారం రోజు జరిగిన ప్రచార కార్యక్రమంలో తెలిపారు.

పంచాయితీ ఎన్నికలు ఈసారి కేవలం ఒక పదవి కోసం జరిగే పోటీగా కాకుండా, గ్రామంలో నూతన శకాన్ని ఆకాంక్షిస్తున్న యువతరం, పాత విధానాలను అనుసరించే వర్గాల మధ్య జరుగుతున్న కీలకమైన ప్రజా పోరాటంగా రూపుదాల్చాయి అన్నారు. ఆమెకున్న మొండి ధైర్యమే ఆమెను స్థానిక పొనకల్ గ్రామ సర్పంచి ప్రధాన అభ్యర్థిగా ముందుండేలా చేసింది. అని స్థానిక పోనకల్ పట్టణ ప్రజలు అంటున్నారు

యువత ఆకాంక్షలకు ప్రతిబింబంగా దర్శనాల



అనసూయ మల్లేష్ ముఖ్యంగా, సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన దర్శనల అనసూయ మల్లేష్ గ్రామంలో బలమైన మార్పు, అభివృద్ధిని కోరుకునే యువత ఆకాంక్షలకు ప్రతిబింబంగా నిలుస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆమెనే ప్రధాన ఆకర్షణగా మారారు. ఈసారి యువత, విద్యావంతులు, మార్పును కోరుకునే అన్ని వర్గాల నుంచి అపూర్వమైన మద్దతు లభిస్తోంది. దశాబ్దాలుగా పాతుకుపో యిన పాత విధానాలకు స్వస్తి పలికి, పారదర్శకమైన, క్రియాశీలకమైన పాలనను స్థాపించాలనే ఆమే లక్ష్యం ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. ఇంటింటికీ "కత్తెర": గుర్తు ను ముమ్మరంగా ప్రచార పర్వం ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. దర్శనాల అనసూయ మల్లేష్ తన మద్దతుదారులతో కలిసి ఇంటింటికీ బయలుదేరి విస్తృతంగా ప్రచారం చేస్తున్నా రు. యువ నాయకత్వం: పాత తరం నాయకులతో విసిగిపో యిన యువత, దర్శనాల అనసూయ మల్లేష్ నీ తమ ప్రతినిధిగా చూస్తున్నారు. అని అన్నారు ఆమె విద్యావంతురాలు కావడం, ఆధునిక ఆలోచనలు కలిగి ఉండటం వారికి మరింత ఆకర్షణగా మారింది.

ముఖ్యహామీలు: పట్టణ గ్రామంలో పారదర్శకత, ఉద్యోగ అవకాశాల కల్పన, మెరుగైన మౌలిక వసతులు, మరియు ప్రజా సమస్యలపై తక్షణ స్పందన వంటి కీలక అంశాలను తన ప్రచారంలో ప్రముఖంగా ప్రస్తావిస్తున్నారు. కత్తెర గుర్తుతో ఓటర్లను పలకరిస్తున్న దర్శనల అనసూయ మల్లేష్ మహిళల నుంచి, మధ్యతరగతి వర్గాల నుంచి అనూహ్యమైన ఆదరణ లభిస్తోంది. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఆమెకు ఉందని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు ఈసారి చరిత్రలో నిలిచిపోయేలా కనిపిస్తున్నాయి. దర్శనాల అనసూయ మల్లేష్ విజయం సాధిస్తే, పోనకల్ పట్టణ గ్రామ పాలనలో కొత్త అధ్యాయం మొదలైనట్లే అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ ప్రజా పోరాటంలో ఓటరు ఏ నిర్ణయం తీసుకుంటారో తెలియాలంటే ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు వేచి చూడాల్సిందే.

# మొదటి విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి,

- **తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 9, 2025:**

2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు-2025 లో ఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఎన్నికల సంఘం కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సాధారణ, వ్యయ పరిశీలకులు, జిల్లా పంచాయతీ అధికారులతో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు తీసుకోవలసిన చర్యలు, ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఓటర్ల ప్రభావిత అంశాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడతలో రాష్ట్రంలోని 3 వేల 834 గ్రామపంచాయతీ సర్పంచ్, 27 వేల 628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు 37 వేల 562 పోలింగ్ కేంద్రాలలో 56 లక్షల 19 వేల 430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. సర్పంచ్ స్థానానికి 12 వేల 960 మంది, వార్డు సభ్యుల స్థానానికి 65 వేల 455 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. పంచాయతీ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ సమయాలలో






జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో మొదటి విడత ఎన్నికలలో 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించడానికి పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. స్టేజ్ 2 ఆర్. ఓ. లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, పోలింగ్, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ అందించి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక కల్పించడం జరిగిందని తెలిపారు. ఆయా మండల కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో కౌంటర్లు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నిక సజావుగా జరిగేలా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోహర్ మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు రాజేశ్వర్, మంచిర్యాల డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల జిల్లా అదనపు ఎన్నికల అధికారి, పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి గణపతి, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు

# ఎస్టిపిపి ని సందర్శించిన సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 9 :**

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను సోమవారం రోజున సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ, బాలరాజు , సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి జిఎం (ఎస్టిపిపి) శ్రీ ఎం నరసింహా రావు స్వాగతం పలికారు.





ఈ సందర్శనలో భాగంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ బాలరాజు , ఎస్టిపిపి లోపల ఉన్న సెక్యూరిటీ పోస్టులను తనిఖీ చేయడం జరిగింది. అలాగే మూడో యూనిట్ నిర్మాణ ప్రాంతాన్ని , మిథనాల్ ప్లాంటు మరియు ఏరియా స్టోర్స్ ను తనిఖీ చేయడం జరిగింది. అలాగే ఎస్టిపిపి లో ఉన్న సిఐఎస్ఎఫ్ కమాండెంట్ ను కలసి ప్లాంటు సెక్యూరిటీ విషయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. అనంతరం సిఐఎస్ఎఫ్ కంట్రోల్ రూమ్, మెయిన్ గేటు, మెటీరియల్ గేటు లను తనిఖీ చేసి ప్లాంటుకు వచ్చే మనుషులకు, వాహనాలకు గేటు పాస్ ఇచ్చే విధానాన్ని ,అక్కడి వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్లాంటుకు మొదటి సారి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ బాలరాజు , విచ్చేసిన సందర్భంగా జిఎం (ఎస్టిపిపి) శ్రీ ఎం నరసింహ రావు , వారిని శాలువా తో సన్మానించి, మొక్కను బహుకరించారు.

ఈ కార్యక్రమంలో ఎజిఎం(ఫైనాన్సు) శ్రీ మురళీధర్ , డీజీఎం(పర్సనల్) శ్రీ డి కిరణ్ బాబు , డీజీఎం (ఎఫ్ జిడి) శ్రీ మహేందర్ , ఎస్వో టు ఈడి శ్రీ కే వెంకటయ్య , ఎస్వో టు జిఎం శ్రీ శంకర్ , సీనియర్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 9:**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు భీమారం మండల కేంద్రంలోని ఆవుడం ఎక్స్ రోడ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవిడపు రమేష్ మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా తెలంగాణ కావాలని ప్రజలు పోరాడుతున్నారని, సోనియా గాంధీ తెలంగాణ ప్రజల డిమాండ్ ను గుర్తించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసినట్టు, అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న భీమారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి అలకాటి భాగ్యలక్ష్మి-తిరుపతి, కొక్కుల నరేష్, అరకాల రమేష్, పద్మశాలి సంఘం, పాల్గొన్నారు

# టేకుర్తి గ్రామ 4 వార్డ్ మెంబర్ స్టూలు గుర్తుకే ఓటు వేసి గెలిపించగలరు

**టేకుర్తి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 09 డిసెంబర్**





హుజురాబాద్ నియోజకవర్గం లోని ఇల్లందకుంట మండలం టేకుర్తి గ్రామంలో నాలుగవ వార్డ్ మెంబర్ అభ్యర్థిగా మహిళా సీనియర్ సామాజికవేత్త, న్యాయకోవిధురాలు,విద్యా వేత్త, రాం.పద్మ B.Com. B.Ed TET (LLB) స్థానిక సమరానికి సై అంటూ కాలు దువ్వారు. మూడవ విడత (డిసెంబర్ 17) న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో స్టూల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.టేకుర్తి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలకు హామీలు ఇచ్చారు.టేకుర్తి గ్రామ నిరుపేదలకు, యువతీ, యువకులకు అందుబాటులో ఉంటూ సేవా దృక్పథంతో పనిచేస్తానని తెలిపారు.

# 'ఎంపానెల్ లేకుంటే అక్రిడిటేషన్ రాదు' ఎవరు.. ఎవరికోసం రాసుకున్న చట్టం ఇది ?

**-అనధికారిక షరతులను చేర్చడం పాలకుల పారదర్శకతకు విరుద్ధం**
**-అక్రిడిటేషన్, ఎంపానెల్మెంట్ ప్రక్రియలను తక్షణమే వేరు చేయాలి**
**-అక్రిడిటేషన్ కు పాత, పారదర్శక ప్రమాణాలైన సర్క్యులేషన్, రెగ్యులారిటీ, ఈ-ఫైలింగ్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి**
**-చట్టబద్ధత లేని కొత్త షరతుల పేరుతో అక్రిడిటేషన్ ప్రక్రియను అడ్డుకోవడాన్ని అధికారులు ఆపాలి**
**- మీడియా సంస్థలు ఇచ్చే సిఫార్సును బట్టి వచ్చే అక్రిడిటేషన్ లకు కొత్తగా ఈ నిబంధనలు ఎందుకు? ఎవరి మెప్పుకోసం..?**
**-పాలకుల కుయుక్తులు పత్రికా స్వేచ్ఛకు బంధాలు వేయడానికేనా..?**
**-గుర్తింపు కార్డు ఇవ్వడానికి కూడా ప్రభుత్వ కొలువు ఇచ్చినట్లు ఏమిటో ఈ వింత వైఖరి ?**
**అక్రిడిటేషన్ వృత్తిపరమైన డిమాండ్ కాదు, ప్రజాస్వామ్య విలువలు, జర్నలిస్టుల ఆత్మగౌరవం**
**తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు**



జనసముద్రంన్యూస్, అమరావతి, డిసెంబర్ 9

సమాజంలో చెప్పుకోవడానికి, వినడానికి 'ఫోర్త్ ఎస్టేట్' గా చెప్పుకునే మీడియా రంగం అంటే ప్రభుత్వాలకు బాగా చులకన. జర్నలిస్టులకు అంత చేస్తాం..ఇంత చేస్తామని గొప్పలు చెప్పడం తప్పిస్తే..ఏ ప్రభుత్వం కూడా ఇప్పటి వరకూ చేసిన మేలేమీ లేదు. ప్రభుత్వం ఏ చిన్న కార్యక్రమం చేసినా, ప్రజాప్రతినిధి ఎక్కడకు వచ్చినా.. ముందు చూసేది మీడియానే. అటువంటి జర్నలిస్టుల సంక్షేమం విషయానికి వచ్చే సరికి సవాలక్ష నిబంధనలు. ఎవరైనా ప్రశ్నిస్తే..చూస్తాం, చేస్తామని పనికిమాలిన వాగ్దానాలు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగన్ పాలనలో జర్నలిస్టులకు ఇచ్చే అక్రిడిటేషన్ విషయంలో ఎన్నో కొరివిలు పెట్టి..వంద మంది జర్నలిస్టులలో పదీ పదిహేను మందికి ఇచ్చారు. మిగతా వారు అనర్హులేనని ధృవీకరించేసింది జగన్ ప్రభుత్వం. మళ్ళా ప్రతిపక్షం లోకి వచ్చాకా మీడియో సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు మాత్రం ప్రజలకు సమాచారాన్ని చేరవేసేందుకు ఈ పాత్రికేయులు కావాలి. పనిచేసే జర్నలిస్టులకు ఏ ప్రభుత్వం అయినా ఇచ్చే గుర్తింపు కార్డు అక్రిడిటేషన్ మాత్రమే. అంతకు మించి ఇచ్చేదీ లేదు..జర్నలిస్టులు నోరు తెరచి అడిగేదీ లేదు. అక్రిడిటేషన్ అంటే..అదేదో ప్రభుత్వ కొలువు ఇచ్చేసినట్టు భావించి..అర్హతలు, కొలమానాలూ ఏమిటో ఎవరికీ అర్థం కావడం లేదు.

### బాక్స్ : పత్రికలపై ఏమిటీ వివక్ష ?
### : మేడవరపు రంగనాయకులు

చిన్న పత్రికలకు అక్రిడిటేషన్ ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు జర్నలిస్టులపై వివక్ష చూపుతున్నాయని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఆరోపించారు. ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించారు. అక్రిడిటేషన్ కోసం ప్రభుత్వం మారినప్పుడల్లా కొత్త కొత్త నిబంధనలు తీసుకొచ్చి ఇబ్బందులు పెట్టడం పరిపాటిగా మారిందని విమర్శించారు. చిన్న పత్రికలు నిలబడితేనే నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. జర్నలిస్టుల గొంతు మూగపోవడం అంటే దేశం కూడా మూగపోయినట్లే..అనేది పాలకులు తెలుసుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వ ప్రకటనల కోసం ఉద్దేశించిన 'ఎంపానెల్‌మెంట్' ప్రక్రియ, జర్నలిస్టుల వ్యక్తిగత గుర్తింపునకు సంబంధించిన అక్రిడిటేషన్ కు ముడిపెట్టడం ఎంతవరకు సమంజసం..అని ప్రశ్నించారు. జర్నలిస్టులకు ప్రభుత్వ కార్యాలయాలలో వార్తా సేకరణకు వీలు కల్పించే వృత్తిపరమైన గుర్తింపు అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలంటే పత్రిక యొక్క రెగ్యులారిటీ, సర్క్యులేషన్, ఈ-ఫైలింగ్ వంటి వాటిని పరిగణనలోకి తీసుకుని ఇవ్వాలి. అంతేగానీ ప్రభుత్వ ప్రకటనల కోసం ఉద్దేశించిన ఎంపానెల్‌మెంట్ అంశాన్ని చేర్చి సమస్యను జటిలం చేస్తున్నారని సమాచార శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పత్రికలకు ప్రకటనలు రాకపోయినా.. వారి జర్నలిస్టులకు అక్రిడిడేషన్ నిరాకరించడం కేవలం 'వివక్ష ' చూపడమేనని, చిన్న పత్రికల మనుగడకు ఇది తీవ్రమైన సవాలుగా మారుతుందన్నారు. గతంలో, అక్రిడేషన్ సర్క్యులేషన్, రెగ్యులారిటీ, ఈ-ఫైలింగ్, ఆడిట్ స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఇచ్చేవారు. అదే సమాచార శాఖ ప్రభుత్వం మారాక విధించిన "ఎంపానెల్మెంట్ ఉంటేనే అక్రిడేషన్" అనే కొత్త షరతు, చట్టబద్ధతపై అనుమానం వ్యక్తం చేశారు. కేంద్ర మార్గదర్శకాలు, గత జీవోలు లేదా చట్టాల్లో ఎక్కడా ఈ నిబంధన లేదు. కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడల్లా "కొత్త షరతులు వచ్చే వరకూ అక్రిడేషన్‌లు ఆపండి" అనే ధోరణి కొనసాగడం వృత్తిపరమైన అవమానంగా భావిస్తున్నమన్నారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వడం వలన ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదని.., ఇది కేవలం వృత్తిపరమైన గౌరవం మాత్రమేనని పాలకులు గుర్తించాలని మనవి చేశారు. జర్నలిస్టులకు ఇళ్లు లేదా ఇళ్ల స్థలాలు, స్టేట్ బస్సు పాస్, రైల్వే పాస్, రిస్క్ ఇన్సూరెన్స్, పెన్షన్ లేదా సబ్సిడీ వంటి సౌకర్యాలు లేవు. అక్రిడిటేషన్ విషయంలో ఇంత కఠినంగా వ్యవహరించడం అంటే జర్నలిస్టులపై కూటమి ప్రభుత్వానికి గౌరవం లోపించినట్లు ఉందని అభిప్రాయబడ్డారు. చిన్న పత్రికలు, చిన్న రిపోర్టర్లకు సరైన గౌరవం ఇవ్వకపోతే, సమాజంలో 4వ స్తంభం అనబడే మీడియా బలహీనపడుతుంది. వైవిధ్యభరితమైన వార్తలు, స్థానిక సమస్యలు వెలుగులోకి రావడం కష్టమవుతుంది. చిన్న పత్రికలు బతికి, జర్నలిస్టులు నిలబడితేనే నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. జర్నలిస్టుల గొంతు మూగపోవడం అంటే దేశం కూడా మూగపోయినట్లేనని పాలకులు గుర్తించుకోవాలి. ఇది కేవలం వృత్తిపరమైన డిమాండ్ కాదు, ఇది ప్రజాస్వామ్య విలువలు, ఆత్మగౌరవం, మీడియా స్వేచ్ఛకు సంబంధించిన హక్కుల ఉద్యమం. ఇప్పటికైనా పాలకులు ఈ విషయమై ఆలోచించి చిన్న పత్రికలను ప్రోత్సహించడంతో పాటు జర్నలిస్టులకు సరైన గౌరవాన్ని ఇవ్వాలి. వృత్తిని గుర్తించి అక్రిడిటేషన్ లు ఇవ్వాలని ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని జర్నలిస్టుల తరఫున తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు డిమాండ్ చేశారు.

# ఏపీఎండిసి సంస్థ నందు పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ & ట్రైనింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి!లేని పక్షంలో భారీ ఉద్యమానికి సిద్ధం!!

### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఓబుల్ గారు పిలుపు!!





ఏపీఎండిసీ అవుట్ సోర్సింగ్ &ట్రైనీ కార్మికులను, రెగ్యులర్ చేయాలని, కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు జీవనోపాధిగా ఆధారపడుతున్న, వేలాది మందికి, జీవనోపాధిగా ఉన్న ఏపీఎండిసి సంస్థ ను పరిరక్షణ కోసం పోరాడాలని, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబుల్ పిలుపునిచ్చారు. మంగళవారం, ఏపీఎండిసీ , కార్మికులతో, ఈరోజు ఉదయం ఏపీఎండీసీ నందు కార్మికులతోసమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశం పోరాట కమిటీ జేఏసీ కన్వీనర్ ఆర్ వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.
ఈ సమావేశం లో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఓబులు గారు మాట్లాడుతూ గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం, ఉపాధి కోసం, ప్రజల అవసరాల కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఏర్పడిన ఏపీఎండీసీ సంస్థను నిర్వీర్యం చేసి వారి లాభాల కోసం, పాలకవర్గాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. గత 17 సంవత్సరాలుగా సంస్థ కోసం ఇల్లు భూములు ఇచ్చిన, నిర్వాసితుల కార్మికులను గతంలో మాయమాటలు చెప్పి వారి ఇండ్లు, భూములు తీసుకుని వారిని రెగ్యులర్ చేయకుండా, అవుట్ సోర్స్&ట్రైనీ పేరుతో, దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టపకారం కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకుండా యాజమాన్యం ఆపు చేయడం దుర్మార్గం అన్నారు. కార్మికులకు ఉపాధి కల్పించడానికి, సి అండ్ డి, కోటి టన్నుల నిలవలను ఏ గ్రేడ్ గా మార్చే బెనిఫిరికేషన్ ప్లాంట్ ను వెంటనే ఏపీఎండీసి సంస్థ ఏర్పాటు చేసి ఏపీఎండిసీ సంస్థ లో అవుట్ సోర్సింగ్ & ట్రైనీ కార్మికులుగా పని చేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలన్నారు. చట్ట ప్రకారం ఇవ్వవలసిన గ్రాట్యూటీ ఇవ్వకుండా, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వకుండా, చనిపోయిన కార్మిక కుటుంబాలకు డెత్ ఇన్సూరెన్స్ 10 లక్షల రూపాయలు 8 మందికి చెల్లించకుండా, పెండింగ్ మెడికల్ బిల్లులను చెల్లించకుండా,మధ్యపానం సేవించారని సంవత్సరకాలంగా పక్కన పెట్టిన కార్మికులను ఉద్యోగంలోకి తీసుకోకుండా, ఏపీఎండీసీ యాజమాన్యం కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు, త్వరగా సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి ఉద్యమాలు చేపడుతామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు. 140 సంవత్సరాల క్రితం సాధించుకున్న ఎనిమిది గంటల పనిని, 12 గంటల చేయడం దుర్మార్గమన్నారు. ఫిబ్రవరిలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఢిల్లీ రైతాంగ ఉద్యమస్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో సిఐటియు జాతీయ మహాసభలు ఈనెల 31 నుండి, జనవరి నాలుగో తేదీ వరకు, ఐదు రోజులపాటు, జరుగుతున్నాయని, దేశవ్యాప్తంగా, అంతర్జాతీయం, గా ఉన్న కార్మిక నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు
ఈ మహాసభలో ఏపీఎండిసి కార్మికుల సమస్యలపై తీర్మానం చేసి చర్చిస్తామని తెలియజేశారు. ఏపీఎండీసీ కార్మికులు, సంస్థ పరిరక్షణ కోసం, మరియు వారు చేసే పోరాటాలకు సిఐటియు రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ఇచ్చి వారి పోరాటంలో పాల్గొంటామని వారు యాజమాన్యం ను హెచ్చరించారు
ఈ మహాసభల జయప్రదానికి ప్రతి ఒక్క కార్మికుడు తన వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్. ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, జనరల్ సెక్రెటరీ, ఎం. శ్రీనివాసులు, వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ జ్యోతి నాగరాజు, జేఏసీ కో కన్వీనర్, అరుణావతి, మంగంపేట మైనింగ్ వర్కర్స్ యూనియన్, అధ్యక్ష కార్యదర్శులు, పులగంటి శ్రీనివాసులు, ముత్యాల శ్రీనివాసులు,ముఖ్య యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# నూతన వ్యాపార ప్రారంభోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా

(జన సముద్రం)



(రాజుపాలెం) మండలం కొండమోడు వీరమ్మ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. కన్నా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# 10వ వార్డు లోని సైడ్ కాలువల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు

జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 9



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 10వ వార్డులో మన ప్రియతమ నాయకులు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు సహకారంతో, వార్డులోని సైడ్ కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తీసి వేయించే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాష , సచివాలయం శానిటరీ మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో..

### కారంపూడి లో గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 9





పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి పట్టణంలో ప్రభుత్వ వైద్యశాల నందు ప్రతినెలా 9వ తారీఖున పి.ఎం.ఎస్.ఎం.ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు, ఏ ఎన్ ఎం ఎస్ లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు, స్టాఫ్ కు 200 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. ఈ భోజనాలు పంపిణీకి సహకరించిన దాతలు సముద్రాల ప్రకాష్(యుఎస్ ఏ) ధర్మపత్ని రేణుక కూతురు శృతి, కుమారుడు శ్రీకర్. వీరి సహకారంతో అన్న ప్రసాద భోజనాలు అందించడం జరిగింది. ఈ నారాయణ సేవా కార్యక్రమం వెలుగురు శేషారావు ధర్మపత్ని భారతి పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, ఆతుకూరి అంజని, మాడిశెట్టి పుష్పలత, సముద్రాల పద్మ, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, మద్దు హైమావతి, సూరే ధనలక్ష్మి, పల్లా పద్మ, కోట వరలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ రమ్య, డాక్టర్ లక్ష్మీ మౌనిక, సి హెచ్ ఓ కే. మల్లయ్య, సూపర్ వైజర్ మస్తాన్ వలి, హెల్త్ అసిస్టెంట్ ఎం.లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితులకు జరిమానా విధించిన కోర్టు

జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09.

మద్యం సేవించి బైక్ నడిపిన వ్యక్తిని మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ముగ్గురిని మంగళవారం నాడు పట్టణ సీఐ వెంకటరమణ మాచర్ల ఏజేసీజే కోర్టులో హాజరు పరిచారు. మద్యం సేవించి బైక్ నడిపిన వ్యక్తికి 2000 రూపాయలు జరిమానా విధించారు. బహిరంగ ప్రదేశాలలో మధ్య శ్రమించిన వారికి ఒక్కొక్కరికి 500 రూపాయలు జరిమానా విధించారు అని పట్టణ సిఐ వెంకటరమణ తెలిపారు.



## రికవరీ చేసిన సెల్ ఫోన్లను బాధితులకు అందజేస్తున్న సీఐ వెంకటరమణ"



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 09**

సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారి 10 సెల్ ఫోన్లను రికవరీ చేసినట్లు పట్టణ సిఐ వెంకటరమణ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ల్లో సెల్ ఫోన్ పోగొట్టుకున్న ఫిర్యాదు దారులకు రికవరీ చేసిన సెల్ ఫోన్లును సిఐ వెంకట రమణ మంగళవారం అందించారు.

**ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ**

డిఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఫోన్లును రికవరీ చేసి ఇస్తున్నట్లు చెప్పారు.

ఫిర్యాదిదారులు తమ ఫిర్యాదులను వెనక్కు తీసుకుంటున్నారని తెలియపరిచారు. ఇంకా రికవరీ చేయాల్సిన సెల్ ఫోన్లు వున్నాయని చెప్పారు.

## పేట ప్రశాంతి వృద్ధాశ్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అన్నదానం

## రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి చేతుల మీదుగా వృద్ధులకు అన్నదానం




**జనసముద్రంన్యూస్, డిసెంబర్ 9**
**పల్నాడు జిల్లా,చిలకలూరిపేట,**

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో ఒక ముఖ్యమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.కుటుంబ సభ్యులలో ఒకరు తమ అమ్మమ్మ జ్ఞాపకార్థంగా వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి హాజరై,తమ చేతుల మీదుగా వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రేమ జీవితంలో విలువైన అనుభవాలను, ఆశీర్వాదాలను అందించే వృద్ధులకు సేవ చేయడం సమాజంలోప్రతిఒక్కరిబాధ్యతఅని ఆయనఉద్ఘాటించారు. కేవలం వృత్తి పరమైనబాధ్యతలతో పాటు, ఏపీయూడబ్ల్యూజే కుటుంబ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయం అని కొనియాడారు.

తమ అమ్మమ్మ జ్ఞాపకార్థం ఒక మంచి కార్యక్రమం ద్వారా ఇతరుల ఆకలి తీర్చడానికి కృషి చేసిన కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్,సెక్రటరీ షేక్ దరియావలి గూడూరుసుబ్బు,కొచ్చర్లచందు, పెనుమల మనోహర్, ఎన్. శ్రీకాంత్, సభ్యులు, వృద్ధాశ్రమం నిర్వాహకులు మరియు పలువురు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ని ఢీ కొట్టిన బైక్ యువకుడు మృతి



**జనసముద్రం న్యూస్ ,డిసెంబర్ 9 ఏలూరు జిల్లా ,ద్వారకాతిరుమల**

ద్వారకా తిరుమల మండలం గుండుగోలనుకుంట శివారులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. మృతుడు కామరపుకోటలోని వడ్లపల్లికి చెందిన కంచర్ల తనోజ్ కుమార్ 27 గా గుర్తించారు.

బైక్‌పై ద్వారకాతిరుమల నుంచి ఇంటికి వెళుతుండగా అదే సమయంలో గుండుగొలనుకుంట నుంచి టాక్టర్ రాళ్ళలోడుతో ద్వారకాతిరుమలకు వెళుతున్న ట్రాక్టర్లు వేగంగా ఢీ కొట్టాడు.ఢీకొన్న ప్రభావంతో తనోజ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న ద్వారకా తిరుమల పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.






## ఒంటిమిట్టనుకడప జిల్లాలో ఉంచాలి-లేదంటే రాజంపేటనే జిల్లా కేంద్రం చేయండి"

## నాలుగో రోజు దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ డిసెంబర్ 9 :**

ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ డిసెంబర్ 9 : ఒంటిమిట్ట జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం నాలుగో రోజుకు చేరుకుంది. మండల భవిష్యత్తు కోసం ప్రజలలో నెలకొన్న ఆవేదన, ఐక్యత, సంకల్పం శిబిరం మొత్తం గట్టిగా వినిపించింది. మంగళవారం దీక్షలో ఎంపిటిసి భాష, మామిడి మురళీమోహన్, కొత్తపల్లి పిరయ్య, కల్లూరు బాబు సాహెబ్, కల్లూరు చిన్నబాబు, మాడా వెంకటసుబ్బయ్య, వేంపల్లి మహమ్మద్ హుస్సేన్, మోడే శీతల నాయక్ పాల్గొని మండల హక్కుల కోసం తమ ధృఢనిశ్చయాన్ని వ్యక్తం చేశారు.

నాలుగో రోజు దీక్ష శిబిరాన్ని ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల భావాలని ప్రభుత్వం




గౌరవించాలని, ఒంటిమిట్ట ప్రజల స్పష్టమైన అభిప్రాయం రెండు మాత్రమే అని చెప్పారు,

"మేము కడప జిల్లాలోనే ఉంటాం. అంతే కానీ మార్చాలని చూస్తే రాజంపేటను జిల్లా కేంద్రం చేయండి. రాయచోటి వద్దు" అని కఠినంగా స్పష్టం చేశారు.

ప్రారంభ కార్యక్రమానికి లాయర్ రామదాసు,



పాటూరు గంగిరెడ్డి, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, కట్టా యానాదయ్య, రఘురాం రెడ్డి, చల్లా రోశయ్యతో పాటు జేఏసీ సభ్యులు హాజరయ్యారు. శిబిరంలో రోజు రోజుకు పెరుగుతున్న పాల్గొనేవారి సంఖ్య,ప్రజాస్పందన చూస్తే ఒంటిమిట్టను కడపలోనే కొనసాగించాలనిప్రజలు గట్టిగా నిలబడుతున్నారన్న సంకేతాన్ని మరింత బలపరిచింది.

## చలి కాలంలో జాగ్రత్తలు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

**( జనసముద్రం) (రాజుపాలెం)**

చలి కాలంలో ఈ జాగ్రత్తలు పాటించడం మంచిది.. ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్ .శ్రీనివాస్. లేకపోతే..ప్రస్తుతం చలికాలం మరియు స్క్రబ్ టైపస్ కాలం కూడా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ కాలంలో ఎన్నో వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం ఉంది. ముందుస్తుగా జాగ్రత్తలు తీసుకుంటే ఎంతో మేలు లేకపోతే ఆస్పత్రుల చుట్టు తిరగాల్సి వస్తుంది. చలి కాలంలో రాత్రుల్లో చలి ఎక్కువగా ఉంటుంది. వాతావరణంలో తేమ శాతం తగ్గిపోయి ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. చలిపెరిఇనప్పుడు గాలిలో వైరస్ వ్యాప్తి అధికంగా ఉంటుంది. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు త్వరగా వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆయుష్ వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ఇక జనవరిలో ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశం ఉంది. అయితే చలికాలంలో వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయుష్ వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పిల్లల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలంటున్నారు. చలికాలంలో తాజాగా ఉండే ఆహారం తీసుకోవడం మంచిది. అలాగే జామ, దానిమ్మ, రేగు, బొప్పాయి, అరటిపండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా విటమిన్ సి ఉన్న పండ్లను తీసుకోవడం మంచిది. ఇవి జలుబు, ఫ్లూ నుంచి రక్షిస్తాయి.



చలికాలంలోరోగనిరోధక శక్తి తక్కువగాఉంటుందని, జలుబు, దగ్గు వంటివి త్వరగా వస్తాయని ఆయుష్ వైద్య నిపుణులు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు ఎన్నో జాగ్రత్తలు పాటించాలి.

అసలు అసలే స్క్రబ్ టైపస్ కాలం కావున జాగ్రత్తలు పాటించాలి గోరువెచ్చని నీటిని త్రాగాలి . రోజు రాత్రి పూట 150 ml పాలలో అర టీ స్పూన్ పసుపు కలుపుకొని వేడివేడిగా త్రాగవలెను. చ్యావన ప్రాశ్య లేహాము ఉదయం సాయంత్రం 10 గ్రాములు తినవలెను మరియు అల్లం టీ తాగవలెను ఆహారంలోకోతిమీరపుదీనామిరియాలుతీసుకొనవలె

నుమనషి శరీరానికి యాంటీ యాసిడ్స్ ఎంతో అవసరం. గుడ్లు, చేపల్లో ఇవి అధికంగా లభిస్తాయి. జింక్ ఉండే బాదం వంటి ఆహారాన్ని అధికంగా తీసుకోవాలి. రోగకారక క్రిములతో పోరాడే పెరుగును తీసుకోవడం ఉత్తమం. ఎప్పటికప్పుడు వండిన ఆహారాలు తీసుకోవడం మంచిది. బయటి ఆహారాన్ని దూరం పెట్టడం మంచిది. మార్కెట్‌లో లభిస్తున్న నల్లద్రాక్ష చర్మ సంరక్షణకు దోహదం చేస్తుంది. వీటిలో విటమిన్ ఏ, బీ1, బీ2 ఉంటాయి. పిల్లల్లో కడుపునొప్పికి నివారణిగా పని చేస్తాయి.

చర్మ రక్షణకు జాగ్రత్తలు ప్రతి రోజు బయటకు వెళ్లేవారు ఎక్కువ శాతం శరీరాన్ని కప్పి ఉంచే వస్త్రాలను ధరించడం మంచిది. చాలా మందికి చలికాలంలో కూడా ఏసీ అలవాటు ఉంటుంది. ఏసీల్లో ఎక్కువగా గడపకపోవడం మంచిది. ఎండకు వెళ్లాలని అనుకుంటే సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. స్నానం చేసే ముందు రెండు చెంచాల నూనెను నీటిలో వేయడం ద్వారా చర్మం మృధుత్వాన్ని కాపాడుకునే అవకాశం ఉంది. రాత్రివేళల్లో నిద్రించే ముందు మోచేతులు, మోకాళ్లు పగలకుండా నువ్వుల నూనె, లేపనాలు రాసుకుంటే మంచిది. థైరాయిడ్ తరహా సమస్యలున్న వారు పైజాగ్రత్తలతో పాటు ఇంట్లో సాక్సులు ధరించడం ముఖ్యం అనీ మీకు ఏమైనా సమస్యలు ఉంటే దగ్గర్లో ఉన్న ఆయుష్ వైద్య అధికారిని సంప్రదించగలరు డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

## గ్రామ రోడ్ల వెడల్పులకు ప్రజలందరు సహకరించాలి

## - ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీర్ ,చంద్రశేఖర.



**కుందుర్పి, డిసెంబర్, 9, జనసముద్రం న్యూస్:**

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కుందుర్పి గ్రామం ప్రధాన రహదారికి భవిష్యత్ దృష్ట్యా రోడ్డును 60 అడుగులు వెడల్పు చేయడానికి ప్రజలందరూ అధికారులకు సహకరించాలని, ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీర్, చంద్రశేఖర ,ఇతర శాఖలు అధికారులపై ప్రజలును కోరారు.

మంగళవారం మండల కేంద్రమైన కుందుర్పిలో వివిధ శాఖలు అధికారులు, టిడిపి నాయకులు ఆధ్వర్యంలో 60 అడుగుల రోడ్డుకు ఇరువైపులా ఇంజనీరింగ్,ఇతర శాఖల అధికారులు మార్కింగ్ వేసారు. ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీర్, చంద్రశేఖర విలేఖర్లతో మాట్లాడుతూ. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రోడ్లు భవిష్యత్తు దృష్ట్యా వెడల్పులకు రూ, రెండు లేదా మూడు కోట్ల నిధులు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదన నివేదికలును చేరవేస్తామన్నారు. గ్రామ రోడ్డు కేంద్రం మధ్య నుంచి ఇరువైపుల ముప్పై అడుగులు వెడల్పు చేస్తామని తెలిపారు. తద్వారా ఇరువైపులా రోడ్డుకు మూడు అడుగుల ఫుట్పాత్ 3 అడుగుల డ్రైనేజీకి కేటా యిస్తామన్నారు. స్థానిక కన్నే భాషప్ప ఆలయం నుంచి ప్రధాన రహదారి గుండా కుమ్మరి వారి క్రాస్ వరకు అధికారులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు సర్పంచ్ ,భర్త ,పర్యవేక్షించి మార్కింగ్ ఇచ్చారు. గ్రామంలో వర్షపు నీరు వస్తే రోడ్డుపైన నిల్వ ఉండడం, ప్రధాన రహదారి పైన నీరు ఆసుపత్రిలోకి వెళ్లడం దుర్వాసన కొట్టడం, రోడ్డుకిరువైపులా ద్విచక్ర వాహనాల నిలిపి ట్రాఫిక్ సమస్య పట్టిపీడించడం, తదితర సమస్యలతో ప్రజలు తీవ్ర ఇక్కట్లును ఎదుర్కొంటున్నారని అధికారులు పేర్కొన్నారు.

బాత్రూంలువున్న కొంతమంది వ్యక్తులు బాత్రూంలోకి నీరు వదలకుండా రాహదారిపైకే వదిలేవారు. ఈ క్రమంలోనే రోడ్డుపైకి ఇంటిలోని బాత్రూం నీరును వదిలీ తీరుతాము అన్నవారు నేడు రోడ్లు కటింగ్ తో డోలమానంలో పడి, ఆత్మ పరిశీలన చేసుకున్నారు. ఏది ఏమైనా రోడ్లు వెడల్పులు ఎప్పుడైనా విస్తరణ జరిగి తీరాల్సిందే అని, అదేదో ఇప్పుడే జరిగితే బాగుంటదని ప్రజలు భావిస్తున్నారు. గ్రామ రోడ్లు కటింగ్ రావడంతో గ్రామస్తులు అధికారులును హర్షించి, అభినందించారు.

ఈ కార్యక్రమంలో అధికారి లక్ష్మి శంకర్, కార్యదర్శులు వీఆర్వోలు ,సచివాలయ అధికారులు ,గ్రామ సర్పంచ్ భర్త, కె, రామమూర్తి, మాజీ గ్రామ సర్పంచ్, నరసింహప్ప, సాగునీటి సంఘం అధ్యక్షుడు రామ్మూర్తి నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షుడు రంగనాథ్, మాజీ సింగల్ విండో ఉపాధ్యక్షుడు, బసప్ప,




# లింగపాలెం మండలం ఎక్సైంజి పోలీస్ వారి దాడులు



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి డిసెంబర్ 09**

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఏలూరు శ్రీమతి .శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు కె.వి.యన్.ప్రభుకుమార్,డీపీవుఏలూరుజిల్లా ఆవులయ్య ఆదేశాలు ప్రకారము , చింతలపూడి స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది కలిసి ఎక్సైజ్ నేరములు కొరకు లింగపాలెం మండలం, వేములపల్లి గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు చేయగా వెలగలేటి బాబురావు వద్ద నుండి (01) లీటరు నాటు సారాయి స్వాధీన పరచుకొని అతని పై కేసు నమోదు చేయడమైనది!

అలాగే చింతలపూడి లోని పలు మద్యం దుకాణాలను తనిఖీలు నిర్వహించినారు!

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ. లు అబ్దుల్ ఖలీల్, జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని చింతలపూడి ఎక్సైజ్ సి. ఐ అయిన పి.అశోక్ తెలిపినారు!

# పట్టిసీమలో ఉచిత కంటి వైద్య శిబిరం.



**ఏలూరు జిల్లా, పోలవరం మండలం,**
**జనసముద్రం న్యూస్ డిసెంబర్10( ప్రతినిధి)**

మండలంలోని కొత్త పట్టిసీమ గ్రామ సచివాలయంలో సర్పంచ్ మైగాపుల విజయదుర్గ ఆధ్వర్యంలో, అకిరా కంటి ఆసుపత్రి వైద్యుల సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కొత్త పట్టిసీమ సొసైటీ మాజీ అధ్యక్షులు, వైకాపా నాయకులు మైగాపులదుర్గాప్రసాద్,కొత్త పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

కంటి సమస్యలున్న పేషెంట్లు అధిక సంఖ్యలో పాల్గొని కంటి సమస్యలు పరీక్షించుకున్నారు.ఆసుపత్రి వైద్యులు కంటి సమస్యలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తామని, కళ్ళజోడు అవసరం ఉన్నవారికి తక్కువ ధరకే కళ్ళజోడు అందజేయడం జరుగుతుందని ఆసుపత్రి వైద్యులు అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టిసీమ సొసైటీ మాజీ అధ్యక్షులు వైకాపా నాయకులు దుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు, అకిరా కంటి ఆసుపత్రి రాజమండ్రి వైద్యులు,సచివాలయంసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం మండలంలో ఎన్నికల హోరాహోరీ

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, డిసెంబర్ 09:**




మూడో విడుత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వెంకటాపురం మండలం రాజకీయ వేడి రెచ్చిపోతోంది. ఉపసంహరణల గడువు మంగళవారం తో ముగియడంతో తుది జాబితా ఖరారైంది. మొత్తం 18 సర్పంచ్ స్థానాలకు 62 మంది, 166 వార్డు సభ్య స్థానాలకు 365 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 16 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా ఖరారైనట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. వెంకటాపురం మండలంలో మొత్తం 25,336 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 13,485 మంది మహిళలు, 11,870 మంది పురుషులు. మహిళా ఓటర్లు పురుషుల కంటే 1,615 మంది ఎక్కువ కావడంతో ఈసారి ఫలితాలపై మహిళా ఓట్లు కీలకంగా మారనున్నాయి. మండలంలోనే అతిపెద్ద ఓటర్ల సంఖ్య (4,926) కలిగిన వెంకటాపురం మేజర్ పంచాయతీపై జిల్లా నాయకుల దృష్టి కేంద్రీకృతమైంది. ఈ పంచాయతీ ఫలితం మొత్తం మండల రాజకీయాలపై ప్రభావం చూపనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. డిసెంబర్ 17వ తేదీన ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగనుంది. అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఎన్నికల బరిలో బహుళ అభ్యర్థులు నిలవడంతో పంచాయతీ పరిధిలో రాజకీయంగా ఉత్సాహం నెలకొంది. ముఖ్యంగా సర్పంచ్ స్థాయిలో అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండటం ఓటర్లను, నాయకత్వాన్ని అలెర్ట్‌లోకి నెట్టింది. ఎవరి ప్రభావం ఎంత మేర ఉందన్న దానిపై ప్రతి గ్రామంలో చర్చలు సాగుతున్నాయి. అభ్యర్థుల ప్రచారం ఊపందుకోవడంతో గ్రామాల్లో వాతావరణం హోరాహోరీగా మారింది. గ్రామాభివృద్ధి హామీలు, సమస్యల పరిష్కారంపై భరోసాలు చెబుతూ అభ్యర్థులు ఇంటింటికీ బిజీ అవుతున్నారు. చివరికి సర్పంచ్ కిరీటం ఎవరి తలపైన వాలుతుందో చూడాలి అనే ఆసక్తి ఓటర్లలో కనిపిస్తోంది.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా అంటున్న మల్కాపుర్ భోజన్న





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 9**

నిర్మల్ జిల్లా, కుంటాల మండలంలోని కల్లూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మల్కాపుర్ భోజన్న, సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రచారం ప్రారంభించారు. విలేకరులతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మల్కాపుర్ భోజన్న, తెలిపారు.

కల్లూర్ గ్రామంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా పనిచేస్తానని కూడా భరోసా ఇచ్చారు.

మల్కాపూర్ భోజన్న, లేడీ పర్సు గుర్తుకు మద్దతు తెలుపుతూ గ్రామ ప్రజలు 14 తారీకు రోజున తమ 'అమూల్యమైన ఓటు'ను లేడీ పర్సు గుర్తుపై వేసి ఆశీర్వదించాలని కోరారు. లేడీ పర్సు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో తనను గెలిపించాలంటూ గ్రామస్థులను కోరారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ జిల్లా జనసముద్రం న్యూస్ ప్రతినిధి నవంబర్ 9**

కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని మంగళవారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు.

ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల పోషణ, ఎదుగుదల మరియు ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో ఐసిడిఎస్ శాఖ పాత్ర కీలకం:-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 09:**

పిల్లలపోషణ,ఎదుగుదలమరియు ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడానికి ఐసిడిఎస్ శాఖ అధికారులు మరియు సిబ్బంది కృషి చేయాలని సిడిపిఓ, సూపర్వైజర్లను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని బాల సంజీవిని టి హెచ్ ఆర్ డిస్ట్రిబ్యూషన్, గ్రోత్ రిపోర్ట్ పోషన్ ట్రాకర్,పి ఈ స్ హాజరు, బి స్ కిట్, తదితర అంశాలపై సిడిపిఓలు, సూపర్వైజర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమావేశాల్లో ఎక్కువ శాతం విద్యా, ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ఎక్కువ శాతం బడ్జెట్ కేటాయించడం జరుగుతోందన్నారు. ఈ అంశాన్ని బట్టి ప్రభుత్వాలు స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందో తెలుసుకోవాలన్నారు.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు ఎన్నో వేల కోట్ల రూపాయలతో పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు అందజేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అందించే ఆహారం వల్ల దేశ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఐసిడిఎస్ సిబ్బంది కిట్స్ పంపిణీ చేయడం మాత్రమే కాకుండా ఫలితాల ఆధారిత పనితీరుపై దృష్టి సారించాలని కిట్స్ పంపిణీ తర్వాత హిమోగ్లోబిన్ పెరిగిందా లేదా, హైట్ గ్రోత్,వెయిట్ గ్రోత్ వచ్చాయా లేదా అనే విషయాన్ని గమనించి వారికి కావాల్సినసలహాలుసూచనలు అందివ్వాలని అన్నారు.

గర్భిణీలలో హిమోగ్లోబిన్ తగ్గుదలలో పీలేరు, బొమ్మను చెరువు, వైకోట, కలకడ కేంద్రాలలో ఎక్కువగా ఉన్నాయని పురోగతి సాధించాలని అన్నారు. ఈ అంశంపై ఐ సి డి ఎస్ పి డి ప్రతిరోజు మానిటరింగ్ చేయాలని ఆదేశించారు.

అండర్‌వెయిట్ లో వాల్మీకిపురం చిట్వేల్ బి కొత్తకోట తదితర ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయని వాటిలో పురోగతి సాధించాలని అన్నారు.

రాష్ట్రంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అన్నింటిలో మెరుగైన ఫలితాలుసాధించి,మెరుగైన స్థానాన్ని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి హైమవతి,జిల్లా లోని సిడిపిఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.







